RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :01 సంచిక :02 పేజీలు : 6 సోమవారం 02 జూన్ 2025

## మొదలైన మూడు నెలల

# రేషన్ జాతర



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు నేటినుంచి పండుగ చేసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు నెలల బియ్యాన్ని నేటినుంచి పంపిణీ చేయనుండడంతో సామాన్య ప్రజలు పండుగ చేసుకునే పరిస్థితి ఉందికేంద్రప్రభుత్వం వర్షాకాలం నేపథ్యంలో, వాతావరణ ప్రతికూల పరిస్థితులతో జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని, సరుకులను ఒకేసారి ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేయడంతో అందుకు సన్నద్ధమైన పౌరసరఫరాల శాఖ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆ మేరకు ఏర్పాట్లు చేసింది.జిహెచ్ఎంసి తోపాటు రాష్ట్రవ్యాప్తంగా 33జిల్లాలలో ఫోర్టిఫైడ్ రైస్ తో పాటు పంచదార, గోధుమలు కూడా రేషన్ దుకాణాలలో పంపిణీ చేయడానికి సిద్ధమైంది. వచ్చే మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యంతో పాటుగా గోధుమలు, పంచదార నేటినుంచి రేషన్ డీలర్లు ఇవ్వనున్నారు. ఈసారి ముందస్తుగా నైరుతి రుతుపవనాలు రావడం, ఇప్పటికి అనేక రాష్ట్రాలలో భారీ వర్షాలు కురవడం వంటి అనేక ఘటనలతో కేంద్ర ప్రభుత్వం అలెర్ట్ అయింది.

## టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా మల్లు రవి బాధ్యతల స్వీకరణ

మన సాక్షి గొంతుక డెస్క్ టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా నాగర్‌కర్నూలు ఎంపీ మల్లు రవి బాధ్యతలు స్వీకరించారు. (ఆదివారం) సాయంత్రం గాంధీభవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పూర్వ చైర్మన్ జి చిన్నారెడ్డి నుంచి ఆయన పదవీ బాధ్యతలుస్వీకరించారు.టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా నియమితులైన తర్వాత తొలిసారి ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఎంపీ మల్లు రవికి శంషాబాద్ విమానాశ్రయంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి భారీ కాన్వాయ్‌లో టాప్‌లేని కారులో ఊరేగింపుగా గాంధీభవన్ చేరుకున్నారు.

## బెంగాల్‌లో అధికారం మాదే



మన సాక్షి గొంతుక డెస్క్ మమతా బెనర్జీ నేతృత్వంలో పశ్చిమ బెంగాల్లో చొరబాట్లు, మహిళలపై నేరాలు, బాంబు పేలుళ్లు, హిందువులపై దాడులు పెరిగాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.మమత బెనర్జీ పాలనతో బెంగాల్ ప్రజలు విసుగు చెందారని.. ఆమె సమయం ముగిసిందని తెలిపారు. 2026 బెంగాల్ ఎన్నికల్లో అధికారం బీజేపీదేనన్నారు. అలాగే వక్ఫ్ సవరణ చట్టాన్ని ఎవరికోసం వ్యతిరేకిస్తున్నారో మమతే తెలియాన్నారు. అందులో ఏమైన తప్పులున్నాయా ?.. ఆ చట్టం కోసం బెంగాల్ భూములను త్యాగం చేయాలా ? అని ప్రశ్నించారు. 2026 వరకే మమత వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తారని.. అప్పటిదాకే ఆమె ముఖ్యమంత్రిగా ఉంటారంటూ సెటైర్లు వేశారు

## మళ్లీ భానుడి భగభగలు తప్పవా.?



మన సాక్షి గొంతుక డెస్క్ రుతుపవనాల కదలిక ఈశాన్య భారతదేశం వైపు చురుగ్గా సాగుతోందంటే, దక్షిణ భారతదేశంలో మాత్రం అది మందగించింది. దీంతో తెలంగాణలో వర్షాల ఉత్సాహానికి కొంత బ్రేక్ పడింది.వాతావరణ కేంద్రం ప్రకారం జూన్ ప్రారంభంలో వర్షాల తీవ్రత తగ్గి, మళ్లీ ఎండలు పెరిగే అవకాశముందని వెల్లడించింది.మే 31, జూన్ 1 తేదీల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. భద్రాద్రి కొత్తగూడెం, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, గద్వాల్ జిల్లాలకు గ్రీన్ అలర్ట్ జారీ చేశారు. మిగతా ప్రాంతాల్లో పొడి వాతావరణమే కొనసాగనుంది.

## నేటి నుంచే రిజిస్ట్రేషన్లకు

# స్లాట్ బుకింగ్..



మన సాక్షి గొంతుక డెస్క్ సోమవారం (జూన్ 2) నుంచి అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ ప్రారంభం కానుంది. 82476 23578 వాట్సాప్ నెంబర్‌తో వాట్సప్ చాట్‌బాట్ మేధా సేవలు అందించనుంది.ప్రజలకు మరింత సులువైన సమర్థవంతమైన సేవలు అందించబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివార్ ఎక్స్ వేదికగా తెలిపారు. "రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఇప్పటిదాకా రెండు విడుతల్లో ప్రయోగాత్మకంగా 47 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేశాం.జూన్ 2 నుంచి 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేయడానికి అధికార యంత్రాంగాన్ని సిద్ధం చేశాం. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకొస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించాం.

## మంత్రి పదవి వస్తుందని నమ్ముతున్నా



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ మంత్రివర్గ విస్తరణలో నాకు మంత్రి పదవి వస్తుందని నమ్ముతున్నానని..పార్టీ అధిష్టానంపై నమ్మకం ఉందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.మీడియాతో రాజగోపాల్ రెడ్డి చిట్ చాట్ చేశారు. నిజమాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి సహా పలువురు మంత్రి పదవులు ఆశిస్తున్నారని..ఎవరిని మంత్రి పదవి వరిస్తుందన్నది అధిష్టానం చూసుకుంటుందన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కవిత, కేటీఆర్, హరీష్ రావు ల కొట్లాటే సరిపోతుందని..ఇంకా వాళ్లు ప్రజల కోసం ఏం ఆలోచిస్తారని విమర్శించారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## తెలంగాణ రాష్ట్రంలో మరోసారి మద్యం ధరలు పెంచేందుకు రంగం సిద్ధం...?

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 1 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో మరోసారి మద్యం ధరల పెంపునకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం బ్రాందీ విస్కీ స్ప్రాచ్ ధరలు 10 శాతం మేర పెంచేలా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఎక్సైజ్ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఇది అమలు అయితే బ్రాండ్ ను బట్టి క్వాటర్ మీద పది నుండి 80 రూపాయల వరకు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. కాగా ప్రభుత్వం ధరలు పెంచి రెండు వారాలు గడవక ముందే మళ్ళీ పెంచనుండడంతో మందుబాబులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడిన నాటి నుండి ఇది రెండోసారి మద్యం ధరల పెంపులకు నిర్ణయం తీసుకున్నారు.




### అధికారులు అప్రమత్తంగా ఉండండి...

## హైడ్రా కమిషనర్ రంగనాథ్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 1 హైదరాబాద్ నగరంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని నాలలో వరదనీరు మురుగునీరు నీటి ప్రవాహం సాఫీగా వెళ్లేలా చూడాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ లో ఆదివారం హైడ్రా ఆఫీస్ లో ఆయన అధికారాలతో సమావేశం నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు రహదారులు మునిగిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అందరూ అప్రమత్తంగా ఉండి సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ రంగనాథ్ అధికారులను సూచించారు.

## గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు


PROCEEDINGS OF THE TAHSILDAR, BACHANNAPET MANDAL
PRESENT: SRI L.PANI KISHORE,F.A.C

TAHSILDAR,
BACHANNAPET MANDAL

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోభూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ నిర్దేశానుసారం మండలంలోని 23 రెవెన్యూ గ్రామాలలో ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రోజుకు ఒక రెవెన్యూ గ్రామంలో దిగువన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించబడును. భూ సమస్యలున్న రైతులు సంబంధిత పత్రాలతో సదస్సుకు హాజరైతే, నిర్దేశిత నమూనాలోని అర్జీని నింపడానికి సిబ్బంది సహాయపడతారు. నింపిన అర్జీని ఇట్టి సదస్సులలో సమర్పించవచ్చు. భూ సమస్యలున్న రైతులు ఈ సదస్సులను సద్వినియోగ పరచుకోవలసినదిగా రెవెన్యూ అధికారులు తెలిపారు




## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: గుర్రంపోడు మండలం నడికూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బద్దెపాక శంకర్-పార్వతి దంపతుల కుమార్తెలు నందిని, లాస్య, కుమారుడు శ్రీశాంత్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం ఆదివారం దర్వేశి పురం శ్రీ రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని శ్రీ రేణుకా మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఈ మహోత్సవానికి గుర్రంపోడు మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ హాజరై నందిని, లాస్య, శ్రీ శాంత్ లను ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మజీ ఎంపీటీసీ కలకొండ అనిత కళ్యాణ్, జెడ్పీటీసీ సోషల్ మీడియా ఇన్చార్జి కలకొండ శ్రీకాంత్, నాయకులు టంగుటూరి సాగర్, దాసరి లక్ష్మయ్య, మాతంగి యాదయ్య, ఐతరాజు భరత్, అశోక్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జి.వై.గిరి సాహిత్యం నేటికి ప్రజల హృదయాల్లో నిలిచిపోయింది



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: ప్రజా సమస్యలపై జి.వై.గిరి సృజించిన నాటి సాహిత్యం నేటికి ప్రజల హృదయాల్లో నిలిచిపోయిందని పలువురు ప్రముఖ కవులు, కళాకారులు అన్నారు. కవులు కళాకారుల ఐక్యవేదిక ఆద్వర్యంలో జి.వై.గిరి పౌండేషన్ నిర్వహణలోఆదివారం జిల్లా సిపిఐ కార్యాలయం అభ్యుదయ ప్రజాకవి జి.వై.గిరి 21వ వర్ధంతి సందర్భంగా అభ్యుదయ, సామాజిక చైతన్య పాటల పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి అయిలా సోమనర్సింహచారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐదు దశాబ్దాల క్రితం రాసిన జి.వై.గిరి రాసిన మారాలి మన సమాజం, ఓ వయసుపోరగా, రాబోయే రోజుల్లో అనే పాటలు నేటి పరిస్థితులకు దర్పణం పడుతుందని, ఈ సాహిత్యం గిరి దార్శనికతకు నిదర్శనమని అన్నారు. గిరి ఆశయాలను ముందుకు తీసుకుని పోవాలని కోరారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పాటల పోటీల్లో మచ్చ రేష్మా, ప్రథమ, గుండె కనకయ్య ద్వితీయ, బి.శివుడు తృతీయ బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు కళాకారులు కొలిపాక బాలయ్య, కడకంచి పాపయ్య, సాంబరాజు యాదగిరి, రేలా విజయ్, పానుగంటి రామమూర్తి, లగిశెట్టి ప్రభాకర్, పెట్లోజు సోమేశ్వరాచారి, నక్క సురేష్, చిలుమోజు సాయికిరణ్, గడ్డం మనోజ్ కుమార్, రంగరాజు ప్రసాద్, మసురం రాజేంద్ర ప్రసాద్, సిపిఐ నాయకులు ఆదిసాయన్న, సోప్పరి సోమయ్య, అయిలయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండల కేంద్ర నిరుపేద పద్మశాలి సామాజికవర్గానికి చెందిన రాపెల్లి నాగలక్ష్మికి భర్త శ్రీనివాస్ బ్రెయిన్ సంబంధిత వ్యాధితోబాధపడుతుండగా స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్, వెంటనే బీసీ సంక్షేమ మరియు రవాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి రెండు లక్షల యాభై వేల రూపాయల (2,50,000) ఎల్ ఓ సి మంజూరు చేయించారు. అట్టి ఎల్ ఓ సి మంజూరు పత్రాన్ని వారి కుటుంబసభ్యులకు గ్రామంలో నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు, ఈ సందర్భంగాబాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ ఎల్ ఓ సి ని మంజూరు చేయించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నాగపురి కిరణ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బచ్చన్నపేట మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగాని బాలకిషన్, గోలి బుచ్చిరాజు, వెంకటేశం, పంది పెల్లి ఎల్లారెడ్డి, లక్కర్స్ శ్రీకాంత్, సదానందం, శాంతయ్య, జనగామ బ్లాక్ అధ్యక్షులు దూడల సిద్ధయ్య గౌడ్, జనగామమాజీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి జనగాం యూత్ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలనీ నరేష్, జనగామ ఓబీసీ సెల్ నాయకుడు శామీర్ పేట వెంకట్, రామకృష్ణ, అవధూత, శ్రీనివాస్ రాపల్లి వెంకటేష్, మచ్చ భగవాన్, సిమ్ముల సుధాకర్ రెడ్డి, పాతూరి రామ్మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాపల్లి రామచంద్రం, రాగిశెట్టి అబ్బ సాయిలు, కిచెన్ జంగిడి సిద్ధులు, మరియు బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బతుకును బలిచేయకు


జీవితం విలువైనది
క్షణికావేశానికి గురికావద్దు
బంగారం లాంటి బతుకును
బలి చేయకు
గెలుపు ఓటములు
పొగడ్తలు తెగడ్తలు
ఆకాశంలో తెప్పల్లాంటివి
చీకటి వెలుగులు
ప్రకృతి సహజం
సమస్యలకు భయపడకు
ధైర్యంతో ఎదురుకో
సహనాన్ని పెంచుకో
శోధించి సాధించాలి
సంకల్పమే నీ ఆయుధం
మనసు మాయలో
భంధీవి కాకు
ఒంటరి తనం వద్దు
కలిమిడియే ముద్దు
గతాన్ని తలవకు
వర్తమానాన్ని మరువకు
పోలికత్వంలో కూరుకు
పోకుబతుకు కన్నీటి
దారలలోనే భలిచేయకు
ఆశయేనీఆభరణమైతే
ఆందోళన మాయమౌనులే
మనసు మబ్బుల్లో
ఒత్తిడి జల్లుల్లో
తడిసి ముద్దవుతే
పలకరింపు నీ ఆయుధమైతె
ఆత్మవిశ్వాసమేనీభరోసా
భద్రత అవుతది
నిర్మలత్వం నీ ధరి చేరేను
ఆందోళన అంతరించేను
ఆనందం అవతరించేను
కుంగు బాటుతో
కుదేలు గాకు
ఉల్లాసం ఉత్సాహం
నీ జీవన శైలి అవుతే
సంతోషం సంతృప్తి
నీ ఆస్తులు అవుతాయి
సానుకూలతను పెంచుకో
సంతోషాలను పంచుకో

వ్యక్తిత్వ వికాసం
పుస్తక పఠనం
సజ్జన సాంగత్యం
సమాజ సేవ
ఆధ్యాత్మిక చింతన
చెంతన చేరిపో
ఆత్మవిశ్వాసాన్ని
పెంచుకోమానసిక
ఆరోగ్యాన్ని రక్షిద్దాం
ఆత్మహత్యలు
అరికడుతాం
ఆత్మహత్యలు వద్దు
ఆరోగ్యకరమైన జీవనమే
ముద్దు కుటుంబ వ్యవస్థ
పునరుద్ధరణతోజి
ఆత్మీయత అనురాగం
బంధాలు అనుబంధాల
పూతోటలో
మమత మానవీయతను
పరిమళింప చేద్దాం
మనో ధైర్యం అనే ఆయుధంతో
ఆత్మహత్యలను అరికడుదాం

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం
ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత
ఉత్తమ ఆర్థిక వేత్త అవార్డ్ గ్రహీత
కరీంనగర్ 9440245771



## దార్శనిక అభ్యుదయ ప్రజాకవి జి వై గిరి





(అభ్యుదయ కవి జి.వై.గిరి 21వ వర్ధంతి సందర్భంగా మన సాక్షి గొంతుక న్యూస్ ప్రత్యేక వ్యాసం) పాట ప్రవహించే జీవనది. ఎద నుండి ఎదుకు వాగులా పారి ఆ పాట రాసిన కాలంలోని సామాజిక స్థితిగతులను, సమస్యలను, నాగరికతను, యాసను, భాషను భవిష్యత్ తరాలకు తెలియజేసే సాధనం పాట, మన సంస్కృతిని పరిరక్షించేది పాట. పాట ప్రశ్నించే మార్గం, పాట పోరాట మార్గం. పాట అలసిన జీవనాడూలకు సత్తువ. ఉద్యమానికి చైతన్యం పాట. ఆత్మగౌరవ తెలంగాణ పోరాటాన్ని నడిపింది కూడా పాటే. ఉద్యమాల పురిటి గడ్డ. ప్రపంచానికి భూ ఉద్యమాలను పరిచయం చేసిన గడ్డ జనగామ. బమ్మెర పోతన, పాల్కురికి సోమన దిక్కారస్వరాన్ని పుణికి పుచ్చుకున్న జనగామ జిల్లా వడ్లకొండ గ్రామానికి చెందిన జనగామ అభ్యుదయ కవి జి వై గిరి 50 సంవత్సరాల క్రితమే రచించిన అభ్యుదయ సామాజిక గేయాలు నేటికీ సామాజిక పరిస్థితులను అద్దం పట్టేలా ఉండడం గొప్ప దార్శనికతకు నిదర్శనం. వారి కలం నుండి జాలువారిన పాటలు శృతిలయలపరంగా మనసుకు అత్తుకొని చైతన్యాన్ని నింపే సామాజిక ఆస్త్రాల వంటివి. మారాలి మన సమాజం అంటూ అధికారం అమాయకులపై ఉక్కు పాదం మోపితే, ఏదో మూల విప్లవోద్యమ జ్వాల రగిలి రగిలి నవజ్యోతి కి నాందియగును అని ఆనాడే ఎలుగెత్తిన విప్లవ కవి జి వై గిరి. వీరు రచించిన "అక్షరం" జానపద కళారూపాలు, "సామాన్యుడి బతుకు చిత్రం" పాటలు, "సంఘం" బుర్రకథ, శాస్త్రీయ కోణం ఆవిష్కరించే "మంత్రాల పేరిట చిత్రహింసలు" కంజర కథ , "పీడిత జ్వాల" గేయ సంపుటి, "సంఘర్షణ" పల్లె సుద్దులు, పర్యావరణ పరిరక్షణ, ఓటర్ల చైతన్యం పాటలు ఆనాటి సమాజంలో సామాజిక రుగ్మతలపై యుద్ధాన్ని ప్రకటించాయి. వ్యక్తుల సామాజిక రుగ్మతలకు కారణం సమాజమే అందుకే ముందు సమాజం మారాలంటాడు కవి. తత్వవేత్త బిఎస్ రాములు సంపాదకత్వంలో ప్రచురించబడిన "ప్రవహించే పాట" పాటల సంకలనములో జి వై గిరి గారి 30 పాటలు ప్రచురించబడినాయి. విశేషించి శ్రీశ్రీ, సుద్దాల హనుమంతు సమకాలికుడు అయిన జి వై గిరి అనేక పాటలను అభ్యుదయ గేయ రచయితగా ఆవిష్కరించారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం రాసిన "ఎవరిది తక్కువ కులం ఎవరిది ఎక్కువ కులం" పాట ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందింది. ఈ పాట తాతినేని ప్రకాశరావు దర్శకత్వంలో వచ్చిన "ఆశాజ్యోతి' చలన చిత్రంలో సినిమా విజయానికి దోహదపడింది. బి కే తిలక్ దర్శకత్వంలో 'ధర్మవడ్డీ" చలనచిత్రంలో, ప్రకాష్ దశకథంలో వచ్చిన పిల్లలు కాదు పిడుగులు అనే చలనచిత్రంలోనూ పాటలు రాశారు. ఆర్. నారాయణమూర్తి దర్శకత్వంలో "దండోరా" సినిమాలో "సార మనదిరా సర్కారు మనదిరా" అత్యంత ప్రజాదరణ పొందిన పాటను రచించిన సినీ గేయ రచయిత జి వై గిరి. స్త్రీలను, తోటి వ్యక్తులను, జీవజాలాన్ని గౌరవించే మానవతా విలువల విద్యను చిన్నతనం నుంచే విద్యా విధానంలో అమలు పరచడం ద్వారా సమాజంలో మార్పు సాధించవచ్చు అని ఆనాడే అభిప్రాయబడిన కవి . ప్రజాస్వామ్యం పేరు చెప్పి సాగిస్తున్న పదవుల వేటను పదునెక్కిన కలంతో గర్జించిన కవి. కష్టజీవుల రక్తం కలవారికి భుక్తంమై సామ్రాజ్యవాద బూట్ల కింద నలిగిన కష్టజీవి నరాల చిద్రాన్ని, రక్తపు దోపిడిని తరతరాల బానిసత్వాన్ని పాట ద్వారా కనులు తెరిపించిన కవి. భారతదేశానికి వెన్నుముక యువత. ఓ వయసు పోరగా మన దేశం మనపై ఆధారపడి ఉంది అని పాట ద్వారా యువత శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటినా గొప్ప మోటివేషనల్ రైటర్ జి. వై గిరి. రాబోయే కాలంలో కాబోయే పాలకుడిగా యువతను వర్ణించిన తీరు సమయాన్ని వృధా చేయక సమాజ అభివృద్ధికి తోడ్పడమని మార్పును కోరిన మానవతావాది జి వై గిరి. ఈ పాటలకు దృశ్య రూపం ఇస్తూ, కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ యూట్యూబ్ ఛానల్ ద్వారా వెలువడి విశేష ప్రజాధరణ పొందినవి. గిరి గారి పాటలు మరిన్ని ఈ సి సి ఛానల్ ద్వారా వెలుగు చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం. ఐదు దశాబ్దాలు గడిచిన సజీవంగా నేటి సామాజిక పరిస్థితులకు అద్దం పట్టేలా ఉన్నా జి వై గిరి పాటలకు, రచనలకు సలాం. సరళ పదాలతో సమాజాన్ని కదిలించే రచనలు చేసిన మన కవి, మన ఆత్మగౌరవం జి వై గిరి. వ్యాసకర్తజిపెట్లోజు సోమేశ్వరాచారి, వ్యవస్థాపక అధ్యక్షులుకవి హృదయం సాహిత్య వేదిక.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 02 జూన్ 2025

## గోల్డ్ మెడల్ సాధించిన నందిని కి శుభాకాంక్షలు తెలిపిన రాజు స్వేరో



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 1 హైదరాబాద్ ఆసియా అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో భారత క్రీడాకారుల స్వర్ణ సంబరం కొనసాగుతోంది. శనివారం జరిగిన పోటీల్లో ఏకంగా ముగ్గురు అథ్లెట్లు పసిడి పతకాలు కొల్లగొట్టారు. తెలుగమ్మాయి అగసర నందిని మహిళల హెప్టాథ్లాన్ (5941 పాయింట్లు)లో విజేతగా నిలిచింది. ఈ క్రమంలో సోమా బిశ్వాస్ (2005), స్వప్నా బర్మన్ (2017) తర్వాత ఆసియా అథ్లెటిక్స్‌లో స్వర్ణం నెగ్గిన మూడో భారత మహిళా హెప్టాథ్లెట్‌గా నందిని రికార్డుకెక్కింది ఈ సందర్భంగా తెలుగు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు పురపాలక సంఘం పరకాల పట్టణానికి చెందిన బొచ్చు రాజు స్వేరో వరంగల్ ఎంపీ కంటెస్టెంట్ మాట్లాడుతూ నందిని స్వేరో గురుకుల పాఠశాలలో చదువుతూ అప్పటి గురుకుల పాఠశాల కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రోధల్బంతో పేరెంటి బిడ్డలను ప్రపంచ వేదికపై నిలబెట్టినందుకు మహా మేధావి ఆర్ఎస్పి వారు ఇచ్చిన మెలకువలు వారి ప్రోత్సాహం వలన మట్టిలోని మాణిక్యాన్ని వెలికి తీసిన మహా నాయకుడు అతడు చెప్పిన విద్య వల్ల నందిని వివిధ దేశ రాష్ట్రాలలో క్రీడ పోటీలలో ముందంజ నిలుస్తూ నేడు ఆసియా క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించినందుకు నందిని స్వేరోకు రాజు స్వేరో ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను గజమాలతో ఘనంగా సన్మానించిన ఎంఆర్ పిఎస్ నాయకులు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 1హైదరాబాద్ భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా మే 31న అందుకొని పద్మశ్రీ అవార్డు పొంది న్యూఢిల్లీ నుండి తొలిసారి వరంగల్ నగరానికి వచ్చేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణకి ఘన స్వాగతం పలికారు అదేవిదంగా కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలువేరు శ్రీనివాస్ వరంగల్ రైల్వే స్టేషన్ లో మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలతో ఘనంగా సత్కరించి స్వాగతించారు ఈ ర్యాలీలో మందకృష్ణను ఉద్దేశించి శ్రీనివాస్ మాట్లాడుతూపద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 ఏండ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ జరిగిందని అన్నారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు మార్చి 20న నిండు శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. 30 ఏళ్లుగా సుదీర్ఘ పోరాటం ఫలితం రేవంత్ రెడ్డి హయంలో శాసనసభల్లో బిల్లు ఆమోదం పెట్టారని, అసెంబ్లీలో సభ్యులందరూ ఆమోదించారని తెలిపారు రెండు తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. వీటిలో మాల,మాదిగ ప్రధానమైనవి అని తెలిపారు ఎస్సీ రిజర్వేషన్లపై అధ్యయనం కోసం 1965లో లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వం లోకూర్ కమిషన్ వేసింది. కమిషన్ నివేదక మాదిగలు అన్యాయానికి గురవుతున్నట్టు తెలిపింది. 1996 సంవత్సంలో ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమాలు చేయడంతో, దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది . ఎంతో మంది ప్రాణాలు అర్పించారు నేడు బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.ఎస్సీ సామాజిక వర్గం ఆనందం వ్యక్తం చేస్తున్నారు



## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి సదస్సులు...

### ఈనెల 3 నుండి 20 వరకు గ్రామాల్లో ఏర్పాటు...

### తాసిల్దార్ జి. శ్రీనివాస్

మన సాక్షి గొంతుక/ తొర్రూర్ జూన్ 1.భూ సమస్యల పరిష్కారానికి ఈ నెల 3 నుండి 20 వరకు భూభారతి సదస్సులు గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని స్థానిక తాసిల్దార్ జి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ధరణి పోర్టల్ ఇకనుండి భూభారతిగా మారి సాదా బైనామాలు,భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ గ్రామాల వారిగా ప్రతి గ్రామంలో భూభారతి సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన భూభారతి 2025 యాక్ట్ ప్రకారం సాదా బైనామాల భూ సమస్యల పరిష్కారానికి పరిష్కారం లభించనుందని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామాల్లోని రైతులు భూ యజమానులు సద్వినియోగం చేసుకొని పరిష్కారం కోసం ఈ సదస్సులను వినియోగించుకోవాలని వారు కోరారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గౌరవ పురస్కారం

### -విద్యార్థులు తమ లక్ష్యసాధనకు ప్రణాళికలు సిద్ధం చేసుకొని ముందుకు నడవాలి

### బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామిరెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని ఉప్పరిగూడ గ్రామంలోని కేఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గౌరవ పురస్కారం అందజేశారు. బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డ్ - 2025 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ డిఆర్ఓ వెంకటాచారి, యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ద మిషన్ ఫౌండర్ చైర్మన్ ఏడుకొండలు హాజరై, బూడిద



రాంరెడ్డితో కలిసి విద్యార్థిని,విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో 10వ తరగతి, ఇంటర్, ఎంసెట్ డిగ్రీ లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 120 మంది విద్యార్థిని,విద్యార్థులలో మొదటి ర్యాంక్ పొందిన 60 మందికి రూ.10 వేలు రూపాయలు, ద్వితీయ ర్యాంక్ పొందిన 60 మందికి రూ.5 రూపాయలు చొప్పున నగదు అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ వెంకటాచారి మాట్లాడుతూ.. తన సొంత ఖర్చులతో బిఆర్ఆర్ ఫౌండేషన్ వారు ఇంత చక్కటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం బూడిద రాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తికి విద్య ద్వారానే విలువ లభిస్తుందని, వివేకాన్ని పెంచుతుందన్నారు. విద్య వల్ల కులమతాలకు అతీతంగా గౌరవాన్ని పొందవచ్చన్నారు. విద్యార్థులు తమ లక్ష్యసాధనకు తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకుని ముందుకు నడవాలన్నారు. ఓటమి చెందినప్పుడు కుంగిపోకుండా మానసిక స్థైర్యంతో ముందుకు సాగలన్నారు. అదేవిధంగా ప్రతి పేద విద్యార్థి ఇంగ్లీష్ లో మాట్లాడే విధంగా కోచింగ్ ఇప్పించేందుకు తాను సంకల్పిస్తున్నానని, అది త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉప్పరిగూడ మాజీ ఉపసర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి, గ్రామస్తులు పోరెడ్డి సురేందర్ రెడ్డి, మడుపు గోపాల్, బోసుపల్లి నందకుమార్, మోహన్, చంద్రశేఖర్, నర్కుడి ముత్యాలు, విద్యార్థిని,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చి ఎరువు ( జిలుగ విత్తనాలు) స్వాధీనం...



మన సాక్షి గొంతుక /తొర్రూర్ జూన్ 1.తొర్రూరు పట్టణం లోని చదలవాడ ఉపేందర్ అనే వ్యక్తి వ్యవసాయ సంస్థల నుండి అక్రమ మార్గాల ద్వారా పచ్చి రొట్ట ఎరువు, జిలుగు విత్తనాలు సేకరించి రైతులకు సబ్సిడీ ఆధారంగా పంపిణీ చేయడానికి ఉద్దేశించినట్లు మరియు వాటిని బ్లాక్ మార్కెట్కు మళ్లిస్తున్నట్లు పక్క సమాచారం మేరకు తొర్రూరు స్థానిక పోలీసులు వారి ఇంటి పై తనిఖీ చేయగా వారి నివాస గృహంలో 106 బస్తాల పచ్చి రొట్ట ఎరువు విత్తనాలు (ఒక్కొక్కటి దాదాపు 60 కిలోల బరువు ఉంటుంది) మొత్తం సుమారు 63 క్వింటాళ్ల బరువును స్వాదీనం చేసుకున్నారని మహబూబాబాద్ ఎస్పీ రామ్నాథ్ కేకను ఐపీఎస్ విలేకరుల సమావేశంలో తెలిపారు, వాటి మార్కెట్ విలువ సుమారు రూ.4.5 లక్షలు. వారు రెండు ట్రాలీ ఆటోలలో పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు 1) %ూ 29 ్రూ% 7225 అహిక్ లేలాండ్ (దోస్త్ ప్లస్) డ్రైవర్ బుక్య వీరన్నతో పాటు, 2) %ూ% 24 1 2001 అశోక్ లేలాండ్ (దోస్త్ %ూా%) డ్రైవర్ బానోత్ సురేష్తో పాటు.ఇంకా అతను ఇట్టి విత్తనాలను తరిగొప్పుల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం అనే సురేష్ మరియు బచ్చన్నపేట ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం అనే శ్రీనివాస్ రెడ్డి నుండి తక్కువ దరకు అంటే క్వింటాలుకు 8000/0 కి కొనుగోలు సేకరించి. దానిని నరసరావుపేటలోని శేషాద్రి అనే వ్యక్తికి క్వింటాలుకు 12,000/- కి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు.దీనికి సంబంధించి



పీఎస్ తొర్రూర్లోని %జుజ-ూష్% లోని %జతీ. చీశీ. 162/2025 ఖ/o 318(4), 316(2) దీమీ% 2 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,చదలవాడ ఉపేందర్, తొర్రూరు వారితో పాటు శ్రీనివాస్ రెడ్డి, ఏజెంట్, ఆగ్రో రైతు సేవా కేంద్రం, బచ్చన్నపేట, సురేష్, ఏజెంట్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం తరిగొప్పుల,బుక్య వీరన్న డ్రైవర్,బానోత్ సురేష్, డ్రైవర్, అదుపులో ఉండగా, మరో నిందితుడు శేషాద్రి (రిసీవర్) ను పట్టుకోవడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి వారు తెలిపారు, ఈ యొక్క నిందితులను పట్టుకోవడానికి కృషి చేసిన స్థానిక పోలీసులను వారు అభినందించారు, ఈ కార్యక్రమంలో తోరూర్ డి.ఎస్.పి, తోపాటు సిఐ జగదీష్, ఎస్సై ఉపేందర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## వృద్ధురాలి మెడలోంచి మూడు తులాల బంగారు గొలుసు చోరీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:వృద్ధురాలి మెడలో నుంచి ఓ దుండగుడు మూడు తులాల బంగారు గొలుసు చోరీ చేసిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం... మంచాల మండలం నోముల గ్రామానికి చెందిన మాదరమోని లక్ష్మమ్మ 70 సంవత్సరాలు భర్త నరసింహ ఇబ్రహీంపట్నం కూరగాయల మార్కెట్లో ఆకుకూరలు అమ్ముతూ జీవనం సాగిస్తుంది ఎప్పటిలాగానే ఆదివారం ఉదయం ఆకుకూరలు విక్రయించి బస్టాండ్ కు బయలుదేరింది. ఆమె నడుచుకుంటూ వెళ్లే క్రమంలో ఓ దుండగుడు ఆమెను ఫాలో అవుతూ ఆమె మెడలోంచి సుమారు మూడు తులాల బంగారు గొలుసు చోరీ చేసి కారులో పారిపోయాడు. కాగా బాధితురాలు ఈ ఘటనపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట :జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలోని జడ్పీపిఎస్ఎస్ 2007-08 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తమ జ్ఞాపకాలను, ఆనాటి మధురస్మృతులను గుర్తుచేసుకున్నారు. పాఠశాల జీవితంలో తమ మధురానుభూతులను అందరితో పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకుంటూ వారి ఆశీస్సులు తీసుకున్నారు. తమ అనుభవాలను పంచుకున్న ఉపాధ్యాయులు ఉపన్యాసం ప్రత్యేక ఆకర్షణీయం. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. ఈ రోజు కోసం ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నామని చివరకు ఇలాంటి రోజు వచ్చిందని తెలుపుతూ, వారి మిత్రులను మళ్ళీ 17 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు కోసం ఎంతో శ్రమించి, విజయవంతం చేసిన తమ మిత్రులకు ధన్యవాదాలు తెలుపుకున్నారు.